# కాకిగోల

"అవునే! వెంకమ్మా! కొత్తింటివాళ్ళ కోడలింకా వుందిటే?"

"ఉందమ్మా. వాళ్ళుంచడానికి ఇష్టపడ్డారు కావోలు— వీళ్ళుంచు కున్నారు. ఏమో మనకేం తెలుసు!"

"అయినా రెండునెల్లు కావొస్తూంది కదుటే-ఇంకా అలా కార్యం కాని పిల్లని అత్తారింట్లో వదిలేస్తారే!"

"ఏమో ఎందుకుంచేరో మనకేం తెలుస్తుంది! మరి ఆవిడకి ఆడ సంతానం లేదుగా అందుకని ముచ్చటపడి బొమ్మల కొలువులకీ- అట్ల తదయికీ వుంచుకొని వుంటుంది!"

'ఎంత యిది లేకపోయినా కోడలిని ఉంచుకుంటారే! అందులోనూ ఎదిగిన పిల్లని!"

"అయితేనేంలే మొగుడూ పెళ్ళాలేకదూ, తప్పేమిటి? వాళ్ళ కిష్ట మయింది వుంచుకున్నారు మధ్య నీకూ నాకూ ఎందుకీ గొడవ?"

"ఆ!అలా అనిఊరుకుంటుందా లోకం! పెద్దలనీ ఇరుగనీపొరుగనీ ఎందుకున్నారు? నువ్వేమంటే అను. మనకాలంలో సంవత్సరాడిన తర్వాత అత్తారింట్లో ఎన్నడయినా ఇన్నాళ్ళుండి ఎరిగామే? మరీ చోద్యం కాక పోతే—"

"ఆఁ! మన కాలం!! మన చిన్నతనంలోమాత్రం లేరటే? ఆ సీత ఏమిటి చేసింది? కార్యం కాకముందే అత్తారింట్లో వుండి కడుపు దించు కోలేదూ?"

"ఉన్నా...నూటికో! కోటికో! ఇంతలా ఉండేదా? ఇంతకీ ఆ పిల్ల పుట్టింటా రెందుకుంచారో- ఇన్నాళ్ళు ఎవరైనా అనుకుంటారన్న ఇదైనా లేకుండా ఏంలాసుగుందో ఏమో?"

"సరదాగా ఈ రెండునెల్లూ ఉంచుకుంటాం అంటే ఏమంటారే పుంచక. ఎప్పటికయినా వీళ్ళలో వుండవలసిందే కదూ...ఇంకేం లాసుగూ?"

"పిల్ల అలావుందనా! ఏమో! అక్కడేం పితూరీచేసి వచ్చిందో! మొగుడిమీద చుద్దపచ్చని పుంచేసి వుంటారు!"

"రామ! రామ!! ఆ పిల్ల అలా కనపడదే...ఏమిటలా అంటావు"

"అన్నివేషాలూ వేస్తారు మనదగ్గర. ఏదో సామెత చెప్పినట్టు... ఏమైనా నాకనుమానమే సుమీ. లేకపోతే అలా రాత్రి మూడుగంటలకి కొళాయికని వెళ్ళిపోతుంది. ఇంట్లో కొడుకుని కోడల్ని వదిలేసి మరి ఎవరూ లేరాయె. ఎంత మంచివాళ్ళయినా ఎంత భయస్తులైనా అలాంటప్పుడు పూరుకుంటారే ఏమంటావు?"

"ఏమో మనం చూసొచ్చామేంటి? అనుకుందికి! వాళ్ళెలాటి వాళ్ళో అయినా అంతరాత్రప్పుడు వాళ్ళకి తెలివి రావద్దూ? వచ్చినా తెగించి మాటాడుకోవద్దూ?"

"మాటాడుకోక ఏంచేస్తారూ? అది మాటడకపోయినా వాడూరుకోడు..."

"ఇక పూరుకుందూ మనకెందుకు! గోడలకి చెవులుంటాయి! వింటే మనమీద విరుచుకులారు."

"ఆఁ! లోకసహజం అనుకున్నాం. ఏం మనమేం వాళ్ళని చెడిపో మని కోరతామా?"

"లేదుగాని, మనకెందుకు? అదీగాక మొగుడూ పెళ్ళాలు వాళ్ళేం చేసినా తప్పులేదు. తప్పని ఎవరూ అనలేరు. అలాంటప్పుడు నువ్వూ నేనూ ఉరిపోసుకుచావడం దేనికి?"

"తప్పని ఎవరన్నారు? ఏదో పెద్దలు కార్యంకానిదే కూడదని జెప్పేరు. అంతవరకూ వుంటే వీళ్ళకొంపేం మునిగిపోయిందని?"

"వాళ్ళున్నారో లేదో వుంటారో, వుండరో మనకేం తెలిసి ఏడ్చిం దటే- లేక మనంచూశామా వాళ్ళిద్దరూ కలిసి వుండడం. అనవసరంగా ఎందుకనడం వాళ్ళని వాళ్ళమానాన వాళ్ళుంటేను"

"ఊం, వూరుకోవే నరిసి! ఆవిడ వస్తూంది!"

"రావో, లక్ష్మమ్మా! రా కూర్చో. భోజనం అయిందా!"

"ఆఁ! అయిందమ్మా ఇప్పుడే"

"ఏమిటి వంటకాలు?"

"ఏదో వంకాయకూర, పులుసు, కొబ్బరిపచ్చిడి"

"రెండు ఒత్తులు చేసిపెడుదూ, లక్ష్మమ్మా నువ్వు కుద్దిరంగా చేస్తావు"

"అయ్యో దానికేం? తెంకి చేస్తా"

"ఇంకేం? మన లక్ష్మమ్మ మరి మనవైపే చూడదు, కొడుక్కి వుద్యోగం అనగానే ఏ కొసకో వెళ్ళిపోతుంది?"

"కోడలుకూడా ఇక్కడే వుందిగా! కార్యం ఎప్పుడూ?"

"ఉందమ్మా. మొన్ననేకదూ పుష్టం దిగజారింది? వెంటనే ఆ మన్యం వూరు పంపించేస్తే తిరగవేస్తుందని వుంచేసేం. అట్లతదియ వెళ్ళ గానే పంపించేస్తాం. నాకూ కూతురైనా కోడలయినా అదేగామరీ! ఇంట్లో ఇండెడు బొమ్మలున్నాయి. ఏం చేసుకోను? పోనీ వూరుకోవడం దేనికని కోడల్ని దసరాకి వుంచేసేను."

"అవునమ్మా, అవును! చారెడు పసుపూ కుంకంతో కోడలు ఇంట్లోవుంటే ఇంటికి కళ వుండగా మానుకోవడం దేనికి? మంచి పని చేశావు!"

"పోనీ ఎలాగో ఇన్నాళ్ళుంది. ఆ దీపావళి వెళ్ళగానే పమ్పిం చెయ్యకూడదూ? సరదా పడుతుంది."

"ఎందుకమ్మా! ఆ తర్వాత ఎలాగూ మనదగ్గరే ఉంటుంది. ఈ నాల్గు రోజులకీ మాటపడ్డం దేనికి?"

"మాట దేనికమ్మా! కోడల్ని నాల్గు రోజులుంచుకొంటే తప్పా!! పరాయిదా ఏమేనా. ఏమే, వెంకమ్మా!"

"అవునమ్మా అవును? ముద్దూ ముచ్చట్లూ తీరొద్దూ!! పెద్దయిం తర్వాత ఎద్దులా ఏం బావుంటుందీ!!!"

"ఏమోనమ్మా! యిప్పటికే అందరూ గుసగుసలాడుతున్నారట! నిష్ఠూరం కూడాను తోలేస్తే తీరిపోతుంది."

"ఆఁ, ఎవరమ్మా! అంటారు! కోడలే కాని పరాయి పిల్లకాదు. అయినా అండానికి నోరెలా వస్తుందీ!! వచ్చేది కార్తికమాసం. పూజలూ, పునస్కారాలూను–వాళ్ళింట్లో యివన్నీ తీరుతాయా. ఏమన్నానా? ఆ కాస్తా అయిన తరవాత పంపవచ్చు. అందరిలోనూ కలిసి మెలిసే పిల్ల వెళ్ళిపోతే వీధి చిన్నబోతుంది!!"

"యిన్నాళ్లూ వుంచిన తర్వాత ఇంకా వుంచమంటే బావుంటుందా! మనకు మాత్రం నోరు రావద్దూ? వాళ్ళు రాగానే పంపించేస్తాను."

"పోనీండి. అంతవరకూ కాకపోయినా ఈ అట్ల తదియ వెళ్ళే వరకేనా వుంచకపోతే ఒప్పుకోకండి!"

"అదెలాగో అవుతుంది లెండి. అ తర్వాతే పంపిస్తాం."

'అప్పుడే వెళ్ళిపోతున్నారేం? కూర్చోండి!'

'లేదమ్మా...ఇంట్లో బోలెడు పనివుంది మళ్ళీ వస్తాను లెండి!"

* * * *

"అమ్మడూ కూతుర్ని యింకా తీసుకురావేంటీ?" అన్నాది దీర్ఘం తీస్తూ రామలక్ష్మితో ఓ బోడమ్మ.

"తీసుకు వచ్చేస్తామండీ—రేపో ఎల్లుండో" అన్నది రామలక్ష్మి.

"అదేమిటమ్మా!...మరీ సి...యిన్నాళ్ళుంచుకోవడం ఏమిటీ? వాళ్ళకెంత సిగ్గులేదూ!..."

"సిగ్గేమిటండీ!... వాళ్ళ కోడల్ని ఉంచుకుందికి?...అదేవిటి అలా అంటారు?"

'కాదమ్మా...ఎంత కోడలయినా కార్యం కాక ముందు అన్నాళ్ళుంచుకోవడం—మంచిదేనా?...అయినా మీరెందు కూరుకున్నారూ?"

"వచ్చేవన్నీ...ఆడవాళ్ళ పండగలు—ముద్దూ, ముచ్చటాను... యిక్కడి కొస్తే చాకిరీయేకదూ? అక్కడున్నట్టు అవుతుందా? అందు కని వుంచేశాం... దూరసమ్మంధంకూడా కాదు. మా పిన్ని...కాదన గలమా?"

"బాగుందమ్మా...బావుందీ...యిలా అవబట్టే—కాలం యిలా ఏడుస్తూంది. ఎవరు చేసిన పని వారికి మంచిదే...కాని లోకం ఒప్పు కుంటుందా? కార్యం- చేసెయ్యకూడదూ? తీరిపోతుంది!"

"చేసేస్తామండీ...మనకేం బరువా? కుర్రాడు చదువుకుంటు న్నాడు...తొందరేం?"

"అలా అయితే యిలా వుంచకూడదమ్మా—మీరు చిన్నవాళ్ళు మీకు తెలీదు"

"అంత మాత్రంలో మాకు తప్పేమీ కనపడలేదు. అయినా మొగుడూ పెళ్ళాం తప్పేమిటి?"

"సరే! మీరే యిలా అంటే ఇంకేముంటి. శాస్త్రాలనీ—పురాణాలనీ ఎందుకున్నాయీ? తగలడనా?"

"ఇక్కడే మూలుగుతూ, మూలుగుతూ వెళ్ళి అక్కడ ఇరవై రోజులు లేవ లేదట! మొదటినోము ఎలాగో చెంబెడు నీళ్ళుపోసి అయిం దనిపించారట. తక్కిన రెండు నోములకీ జ్వరమేనట! వెంటనే దిగ పెట్టేస్తే ఏమౌతుందో అని నాలుగ్రోజులపాటు వుంచేరు. ఇంతలో అట్ల తదియ వచ్చింది. ఇంకెలా తీసుకు వచ్చేయడం? అందుకే ఇన్నాళ్ళై యింది. లేకపోతే మేంమాత్రం ఎందుకు చేస్తాం?"

"అదేమిటమ్మా? రెండునెల్లు కావస్తూంటేనూ."

"అబ్బ! చెప్పేదంతా ఏమిటండీ? ఉష్టంతో పడుకుందంటేను."

"అవునమ్మా. ఏదో చెబుతారు మరి! ఇంట్లో చేసుకోలేక కోడల్ని వుంచేసుకొని వుంటుంది!"

"పోనీండి. ఎలాగో ఒకలాగ. వాళ్ళ అత్తారింటే ఉంది కాని పైయింటో లేదు. కొంప మునిగిందేముంటి?"

"సరే ఎప్పుడో తీసుకు వస్తారు. తీసుకురాక ఏం చేస్తారూ?" ఇంతకీ మాకేం మఖ్యసి. చెప్పవలసిందే చెప్పేం. పెద్దవాళ్ళు చెప్పేరు కూడదని! అయినా, ఇప్పుడెవరూ పాటిస్తేనా? న్యాయంగా అయితే కార్యం అయేవరకూ పిల్ల అత్తారింట్లో పొయ్యి ముట్టుకోనేకూడదు. అవన్నీ పోయాయి. ఆ కాలం మరి చూడం."

"సరే అవన్నీ ఎందుకులెండి! మాటకంటాను. ఏమీ అనుకోకండి!! మీ చెల్లెలి మొగుడు పోయాడుకదా. మరి మీ చెల్లి, చీరెలు కట్టడం మానిందా? గాజులు వేసుకోవటం మానిందా? రవికలు తొడగడం మానిందా? ఏమిటి మానింది! చెప్పండి! దేనికదే వుంది" రామలక్ష్మి అనే సరికి ఆ బోడమ్మకి కొంచం కోపం వచ్చింది.

"అవునమ్మా. కాలంతోపాటు మనమూను. వెళ్ళొస్తాను,"

"సరేలెండి. సాయంత్రం—పురాణానికి వస్తారుకదూ!"

* * * *

"చూశావా అక్కయ్యా, నే చెబితే విన్నావా? నల్గురూ ఎలా అనుకొంటున్నారో" అన్నాడు రామలక్ష్మి తమ్ముడు.

"అనుకోనీరా, ఫరవాలేదు. మరేం వుండబట్టకపోతే సరి!" అంది రామలక్ష్మి చిరాకుతో.

"అవునవును! ఎంత చెప్పినా అంతే. వాళ్ళ దగ్గరనుండి అమ్మాయికి నెల తప్పిందని శుభవార్త వస్తేనేగాని తీసుకురాకు. నాకేం?" అన్నాడు.

ఈమాట వినేసరికి రామలక్ష్మికి మనస్సు చివుక్కుమంది. సిగ్గులేకుండా అంతమాట తన తమ్ముడే అంటాడని అనుకోలేదు.

"బావుందిరా, తమ్ముడూ! అందరూ నీలాగే వుండరు! నాల్గురోజులాలస్యం అయేసరికి నానామాటలూ అనుకోవడం! మహా బుద్ధిమంతుడులా చెబుతున్నావు. జ్ఞాపకం తెచ్చుకో! మనవూళ్ళో తోటకి కాపలా వెడతానని పక్కయింటి అమ్మాయిని పట్టుకు వెళ్ళాడలేదూ? ఎవరికి

తెలివి బుద్ధులు! దానికన్నా తప్పేం ఏమిటిది? ఒకవేళ ఏమయినా కూతురూ, అల్లుడే. మరేం ఫర్వాలేదులే."

అని కోపంతో అనేసింది. అది విని నోరెత్తకుండా 'రావు' వెళ్ళిపోయేడు.

స్వవిషయాలు లోకానికి ఇంత భారంగా వున్నాయని ఆమెకు తెలియదు. ఇదంతా విన్న తర్వాత వియ్యపురాలింటికి ప్రయాణమయింది.

"రామలక్ష్మి కూతుర్ని బయటుందిటే, రావమ్మా!'' అంది సుబ్బమ్మ.

"ఆ. ఏమిటీ? నిజమే? అది. బయటుండడం ఏమిటీ? నే నమ్మను సుమీ'' అంది రామమ్మ.

"అయ్యో...నే చూసొస్తేనూ!"

"ఆఁ! మనం ఏమనుకుంటామో అని దాన్ని పైని కూర్చోపెట్టి వుంటారు."

"లేదు నిజంగానే. తెలుస్తూం టేనే!"

"అయితే ఏమీలేదు కాబోలు. వుట్టినే అనుకున్నారు అందరూను.''

"వుట్టినే ఎందుకనుకుంటారు! అయినా ముట్టు అయినంత మాత్రంలో...కాలేదనా! ఏమో ఎవరికి తెలుసు! మన "మీనాక్షిలా ముట్లయినా కంటుందేమో!'' అని కామమ్మ అంది ఇటూ అటూ ఎవరూ లేకుండా చూసి.

"ఏమో అదీ నిజమే" అన్నారు అందరూ కడుపుబ్బ తీరక—

ఈ మాటలన్నీ ఆ పక్కనుండి వింటున్న రామలక్ష్మి—"ఇంకా వీళ్ళ అనుమానం తీరలేదా!" అని అనుకుంది.

ఆంధ్రపత్రిక 20-12-50